# పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా అద్భుత ఫలితాలు

## పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ:: జూన్ 16(వాయిస్ టుడే): పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు పారిశుధ్యం, పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారాని కోదాడ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టణ పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. కోదాడ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కోదాడ మున్సిపాలిటీలో కోట్లతో పెద్ద చెరువు సుందరికరణ, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, మెగా పార్కులు, ఓపెన్ జిమ్‌లు, సెంట్రల్ లైటింగ్ తదితర నిర్మాణాలను చేపట్టినట్లు వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో కోదాడ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి కోదాడ మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వరాష్ట్రంలో, ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పట్టణాల సమగ్రాభివృద్ధి కావడం జరిగింది అని ఆయన అన్నారు.ప్రతినెలా గ్రామాల అభివృద్ధి కోసం రూ.339 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.148 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని ఆయన తెలిపారు.పట్టణాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన "పట్టణ ప్రగతి"లో భాగంగా చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రంలోని పట్టణాలలో అభివృద్ధి జోరందుకుంది అని ఆయన అన్నారు.పట్టణాలు దేశంలోనే అత్యంత నివాసయోగ్య ప్రాంతాలుగా రూపొందుతున్నవి అని ఆయన అన్నారు.భారీ సంఖ్యలో జాతీయ అవార్డులు పొందిన తెలంగాణ పురపాలికలు అని ఆయన అన్నారు.పట్టణ ప్రగతి లాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవు అని ఆయన తెలిపారు.60 ఏళ్ల ఉమ్మడి పాలనలో మన ప్రాంతం అభివృద్ధి జరగక వెనుకబడిపోయింది అని ఆయన ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకి అందాలని సంస్కరణలు చేపట్టారు అని ఆయన అన్నారు.ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం మన బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది అని ఆయన అన్నారు.అనంతరం కోదాడకు చెందిన 33 మంది జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 96 గజాల చెప్పురా ఇండ్ల పట్టాలని పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు.

అదేవిధంగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారందరినీ ఘనంగా సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు ప్యాకెట్ మనీ...!



పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని. సింగరేణి ఓసిపి-5 లోని పిసి పటేల్ ఓబి కంపెనీ మేనేజర్ పెద్దపల్లి రవీందర్ పటేల్ పుట్టిన రోజు సందర్భంలొ రవీందర్ పటేల్ పుణ్య కార్యానిక పూనుకున్నారు...జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలొ...RFCL సమీపంలోని చైతన్య పురి కాలనీ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలొ నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకూ... పాకెట్ మనీ అందించారు.. పాల్గొన్నవారు దయానంద్ గాంధీ పద్మావతి శైలజ అనసూయ.. పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పట్టణాలు అభివృద్ధి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు(వాయిస్ టుడే): హైటెక్‌సిటీ శిల్పకళావేదికలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్, ఐటీ శాఖామంత్రి కేటీఆర్‌ను మర్యాదపూరకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి, మంత్రి కేటీఆర్ అంతర్జాతీయ పరిశ్రమలు మన రాష్ట్రానికి తెచ్చేలా చేస్తున్న కృషితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు బంగారు భవిత అందిస్తారని తెలిపారు. దీనికి మనందరం కలిసి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన తెలిపారు.

## కొండాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్



కొండాపూర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో నిర్మితమైన నూతన వార్డు కార్యాలయాన్ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిధిగా హాజరై, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాలు మేరకు, ప్రజల చెంత పాలన ఉండి, ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం చూపే విధంగా పరిపాలన ఉండాలనే గొప్ప దృక్పధంతో ఈ రోజు వార్డు కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసుకోవటం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఎంతో బిజీగా ఉండే నగరవాసులు తమ సమస్యలు పరిష్కారం కొరకు ఈ వార్డు కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వార్డు కార్యాలయలలో ముఖ్యంగా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఎంటోమలజీ, పారిశుధ్యం, జలమండలి, విద్యుత్ తదితర శాఖలు అన్ని కూడా ఈ వార్డు కార్యాలయలలో సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు తమ సమస్యలు వివరాలతో కూడిన పిర్యాదు ఈ వార్డు కార్యాలయంలో నమోదు చేస్తే, వారికీ రసీదు అందిచడం, త్వరిత గతిన ఆ యొక్క సమస్య పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ కూడా తమ సమస్యల పరిష్కార వేదిక అయినా ఈ వార్డు కార్యాలయ సేవలు వినియోగించుకొవాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కోరారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా నోడల్ ఆఫీసర్ పి నరేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ డీఈ రమేష్, ఏఈ జగదీష్, జలమండలి మేనేజర్ సందీప్, ఎంతోమలజీ ఇంచార్జి అబ్దుల్ సత్తార్, యూసీడి సీఓ పద్మ, ఎలక్ట్రికల్ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె. బలరాం యాదవ్, సీనియర్ నాయకులు నరసింహ సాగర్, జంగం గౌడ్, రూప రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, గువ్వల రమేష్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, సిద్ధిక్ నగర్ ప్రెసిడెంట్ బసవ రాజు, నీలం లక్ష్మి నారాయణ, సాగర్ చౌదరి, విజయ్ కుమార్, వెంకటి, బిక్షపతి, తిరుపతి యాదవ్, తిరుపతి పటేల్, ఇమామ్, నందు, సాగర్ చౌదరి, ఆనంద్ చౌదరి, పి. రామకృష్ణ, సాయి శామ్యూల్ కుమార్, సోమా రాజు, బిక్షపతి, గణపతి, జలీల్ ఖాన్, కరీం, జుబెర్, హినాయత్, విజయ్, కృపాకర్, ఖాసీం, స్వామి సాగర్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, వెంకటేష్, వీరేష్, సాయి బాబు, షేక్ రఫీ, హినాయత్, సోమరాజు, రఫియా బేగం, శ్యామల, జుబెర్, వసీమ్, జహంగీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్యుకేషన్ హాబ్‌గా కరీంనగర్

### ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల

కరీంనగర్, జూన్ 16( వాయిస్ టుడే): రానున్న రోజుల్లో కరీంనగర్ ను ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చి దిద్దుతామని అన్నారు. కరీంనగర్ పట్టణం లోని వాల్మీకి విద్యాలయం లో ట్రస్మా ఆత్మీయ సమ్మేళనం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు.మంత్రి గంగుల కమలాకర్ ను ట్రస్మా సభ్యులు శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో తనను నమ్మి మూడు సార్లు గెలిపించిన ప్రజలకోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. 9 యేండ్లలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుతానని అన్నారు.మిగితా సమయంలో తన ధ్యాస అంత అభివృద్ధి పై న అన్నారు.. నగరంలో ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం తో కరీంనగర్ అభివృద్ధి కుంటుపడింది. నిధుల కోసం అప్పటి పాలకుల దగ్గరకు వెళ్తే వికిలిగా నవ్వారు. తెలంగాణ వచ్చినంక మొదటి జి.ఓ 250 కోట్ల నిధులు వచ్చాయి అన్నారు. కరీంనగర్ ను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమం లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పారామిత ప్రసాద్ రావు,, సొగాని కొమురయ్య , సతీష్ , అపూర్వ వేణు, ముస్తక్ అలీ ఉన్నారు.

## అనారోగ్యంతో గంధం సునీల్ మృతి



ఖమ్మం, జూన్ 16(వాయిస్ టుడే న్యూస్ బ్యూరో) ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం , బీరోలు గ్రామానికి చెందిన మున్నూరు కాపు మండల అధ్యక్షులు గంధం రవీందర్ కుమారుడు గంధం సునీల్ తీవ్ర అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మున్నూరు కాపు సంఘం జర్నలిస్టు ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షులు , మరియు ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, మున్నూరు కాపు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి వినయ్ వర్ధన్, గంధం శ్రీనివాస్ అట్ల హరీష్, కాంగ్రెస్ నాయకులు సైదేశ్వర రావు, పొనుగోటి సత్యం, గంధం సురేందర్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ,ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు అనసూయమ్మ ,పద్మ ,కుసుమాంబ ,సరోజన ,సునీత, అనిత, తదితరులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి సంతాపం తెలియజేశారు. సునీల్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.








## అమరేశ్వర ట్రేడర్స్ పెస్టిసైడ్స్ షాపు ప్రారంభం

మునగాల జూన్ 16(వాయిస్ టుడే): మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో అమరేశ్వర ట్రేడర్స్ పెస్టిసైడ్స్ షాపు ను శుక్రవారం వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య,మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పెస్టిసైడ్ మందులు అందించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతంలో రైతులకు అందుబాటులో అమరేశ్వర ట్రేడర్స్ సీడ్స్, పెస్టిసైడ్స్ షాపు ప్రారంభించడం అభినందనియమాని వారు అన్నారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాపు యజమాని కోల్లిశేట్టి నాగరాజు, తల్లిదండ్రులు రంగయ్య, వెంకమ్మ, రైతులు దేశగాని యాదగిరి,మాతంగి వెంకన్న, కోట వెంకటేశ్వర్లు, వల్లోజ్ శీను,కొల జోగయ్య, పాపయ్య,కొట వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.




## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

హుజూర్నగర్ జూన్ 16 (వాయిస్ టుడే) హుజూర్నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నందు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో అన్ని శాఖల నివేదికలను ఆయా శాఖాధి ప్రతులు చదివి వినిపించినారు. అధికారులు అందరు సమావేశమునకు సకాలంలో హాజరు కావాలని ఎం పి పి కోరినారు.బయో మందులు గుంటూరు కృష్ణ జిల్లాల నుండి వచ్చి మన వద్ద అమ్ముతున్నారు అవి అమ్మకుండా తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులల్లో పూడిక మట్టిని రైతులు పొలాలకు తీసుకుపోయే విధముగా రైతులకు అధికారులు ఏటువంటి అభ్యంతరము పెట్టకుండా సహకరించాలని రైతులు లోతు గుంతలు పెట్టకుండా చూడాలని ఎంపీపీ కోరినారు.ఇట్టిసమావేశమునకు ఎంపీటీసీలు సింగతల సైదమ్మ అమరవరం , చీకూరి రాజ రావు గోపాలపురం రణపంగు కాశమ్మ లక్కవరం వల్లభనేని విజయ లక్ష్మి లింగగిరి, మచ్చ వెంకటేశ్వర్లు కరక్కాయలగూడెం, సయ్యద్ అబ్బిద్ బాబా కో ఆప్షన్ సభ్యులు , సర్పంచ్ లు గుజ్జుల సుజాత అమరవరం , కీతజయమ్మ కరక్కాయలగూడెంపత్తిపాటి రమ్య శ్రీనివాసపురం, టి. శాంతకుమారి ఎంపీడీవో మండల స్థాయి అధికారులు అందరు హాజరు అయినారు.




## 7LP ఘటనలో 17 మంది కార్మికులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే చందర్...!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్): 20 సంవత్సరాల క్రితం సింగరేణి లో 7LP గనిలో జరిగిన ప్రమాదం లో 17 మంది కార్మికులు మృతి చెందడం అత్యంత హృదయవిదారకమైన సంఘటనని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 7 ఎల్.ఈ.పి గని ఆవరణలో ప్రమాద మృతుల స్తూపం వద్ద వారికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు . 20 సంవత్సరాల క్రితం ఈ ప్రమాదంలో మృతి చెందిన 17 మంది కుటుంబాలకు ఎక్స్గ్రేషియా విషయంలో ఆ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోరాడని గుర్తుచేసారు. రాబోవు కాలంలో ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య నాయకులుఅయులి శ్రీనివాస్ దేవ వెంకటేష్ ఇనుముల సత్యం ప్యారేమీయా నారాయణదాసు మారుతి తోడేటి శంకర్ గౌడ్ పర్లపల్లి రవి దొమ్మెటి వాసు దాసరి శ్రీనివాస్ జడ్సన్ తదితరులు పాల్గొన్నారు